RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి71 పేజీలు 04 సోమవారం 25 ఆగస్టు 2025

# 3వ ర్యాంక్ తో సీజేఐ అయ్యా

మన సాక్షి గొంతుక డెస్క్ కాలేజీలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థి క్రిమినల్ లాయర్ అయ్యాడు. రెండవ ర్యాంకు సాధించినవాడు హైకోర్టు న్యాయమూర్తి అయ్యాడు. నేను మూడవవాడినిబీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యాను" అని ఆయన అభిమానంతో చెప్పారు. ఆ విధంగా, విద్యార్థులు మార్కులు సాధించడం గురించి ఎక్కువగా ఆందోళన చెందకుండా స్ఫూర్తిదాయకమైన మాటలు చెప్పారు.అదే సమయంలో, కాలేజీకి వెళ్ళకపోయినా నిరంతరం పుస్తకాలు చదివేవాడినని మరియు గత ఐదు సంవత్సరాల ప్రశ్న పత్రాలను పెట్టుకుని సిద్ధమయ్యేవాడినని ఆయన తన విజయం వెనుక ఉన్న రహస్యాన్ని బయటపెట్టారు. దానితో పాటు, చదువును నిర్లక్ష్యం చేయవద్దని కూడా విద్యార్థులను హెచ్చరించారు.



# సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. తన పాలనను రెఫరెండంగా ఉపఎన్నికలకు వెళ్లేదమ్ము రేవంత్‌కు ఉందా? అని ప్రశ్నించారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలవాలి'అని డిమాండ్ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒకరోజు కేసీఆర్ మీద, ఇంకోరోజు తన మీద కేసులంటూ రేవంత్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు.



# దేవుడు గొప్ప డిజైనర్...

# ప్రకృతి ఉత్తమ గురువు



మన సాక్షి గొంతుక డెస్క్ దేవుడు గొప్ప డిజైనర్..ప్రకృతి ఉత్తమ గురువని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని వెల్లడించారు. ఆదివారం జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. లైఫ్ సైన్సెస్‌లో, వైద్యంలో, ప్రకృతి ఉత్తమ గురువని సీఎం పేర్కొన్నారు. మానవులు కృత్రిమ మెదడును సృష్టించడానికి సహజ మెదడును ఉపయోగించారని సీఎం తెలిపారు.



# రాహుల్ యాత్ర అవసరమే లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ పాదయాత్రను యూజ్ లెస్‌గా జనసురాజ్ పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ తేల్చారు.ఇప్పుడు బీహార్‌కు కావాల్సింది ఒక ఒక్క యాత్ర అని.. అది నిరుద్యోగ నిర్మూలన యాత్ర అన్నారు. ఇతర యూజ్ లెస్ పాదయాత్రలతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని తేల్చి చెప్పారు. స్ట్రాటజిస్టు నుంచి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్.. జనసురాజ్ పార్టీని జనంలోకి తీసుకెళ్తారు. పాదయాత్రను సుదీర్ఘంగా చేసి.. మధ్యలో ఆపేసినా.. తర్వాత వివిధ కార్యక్రమాలతో చురుకుగా ప్రజల్లో ఉంటున్నారు.

# రేషన్ కార్డులకు రంగం సిద్ధం

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలో తొలిసారి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం నుంచి జిల్లాల్లో విడతల వారీగా ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది.మొత్తం నాలుగు విడతల్లో రేషన్ కార్డుల జారీని పూర్తి చేస్తారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా పనిచేసే ఈ స్మార్ట్ రేషన్ కార్డుల జారీతో అక్రమాలకు చెక్ పడనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీ జిల్లాల్లో ఎలా జరుగుతుందో కూడా వివరాలను ప్రకటించింది.

# విదేశీ పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాలు విధించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 24 హైదరాబాద్ విదేశీ పత్తి దిగుమతులపై అమలులో ఉన్న 11% సుంకాన్ని ఎత్తేసి విదేశీ పత్తి విచ్చలవిడి దిగుమతులకు అనుమతించిన భారత ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ తక్షణమే విదేశీ పత్తి దిగుమతులపై యధావిధిగా సుంఖాలను విధించి పత్తి రైతులను రక్షించాలని ఎంసిపిఐ డిమాండ్ చేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు అన్నారు.వరంగల్ నగరం వెంకట్రామ జంక్షన్ లోని ఎంసిపిఐ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చందర్ రావు మాట్లాడుతూ ఆగస్టు 15న ఎర్రకోటపై జెండావిష్కరించిన అనంతరం ప్రధాని మోడీ ప్రసంగిస్తూ రైతుల రక్షణ కోసం అడ్డుగోడగా నిలుస్తానని హామీ ఇచ్చారు అది 72 గంటలు గడవకముందే విదేశీ పత్తి దిగుమతులపై భారత ప్రభుత్వం విధించిన 11% పన్ను ఈనెల 20వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఎత్తివేస్తున్నట్లు భారత ఆర్థిక శాఖ ప్రకటించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నీ సంతృప్తి పరిచారు అంటే భారత ప్రధాని భారత రైతాంగానికి ఇచ్చిన హామీ కున్న విలువెంతో చెప్పకనే చెప్పినట్లు అర్థం అయింది.భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఈ 40 రోజులలో దేశంలోని బడా వ్యాపారులు వారికి కావలసినంత పత్తిని దిగుమతి చేసుకుంటారు ఆ తర్వాత మన మార్కెట్లలో కి వచ్చే మన రైతుల పత్తి పంటను కొనే పెద్ద వ్యాపారుల సంఖ్య తగ్గిపోయి చిన్న వ్యాపారులు నాణ్యత పేరుతో పత్తి ధరలు పూర్తిగా తగ్గించి కొనుగోలు చేయడం వలన ముఖ్యంగా తెలంగాణ మహారాష్ట్ర గుజరాత్ పంజాబ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ వాణిజ్య పరిశోధన సంస్థ వారి అభిప్రాయం ప్రకారం 2023 - 2024 సంవత్సరములు అమెరికా నుండి మన దేశానికి పత్తి దిగుమతి 107% పెరిగి 120 కోట్ల డాలర్ల మన ఇండియన్ కరెన్సీ ప్రకారం పదివేల కోట్లు విలువ చేసే పత్తిని దిగుమతి చేసుకున్నారు ఇప్పుడు మన ప్రభుత్వం పత్తిపై 11% సుంకాన్ని ఎత్తేయడంతో ఆస్ట్రేలియా రెండు వందల యాభై ఎనిమిది మిలియన్ డాలర్లు అమెరికా 234 మిలియన్ డాలర్లు బ్రెజిల్ 181 మిలియన్ డాలర్లు ఈజిప్ట్ 116 .3 మిలియన్ డాలర్ల విలువ కలిగిన పత్తిని ఇండియాలో దిగుమతి చేసే అవకాశం ఉన్నట్టు ప్రపంచ వాణిజ్య పరిశోధన సంస్థ అభిప్రాయపడ్డట్లు సుమారు పదివేల కోట్ల విలువ చేసే విదేశీ పత్తి గనుక మన దేశీయ మార్కెట్ ను ముంచెత్తితే మన పత్తి రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. అనడంలో ఎలాంటి సందేహం లేదు అందుకే భారత ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతులపై ఎత్తేసిన 11% సుంకాన్ని యధావిధిగా విధించాలని ఎంసిపిఐ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గనుక సుంకాలు యధావిధిగా విధించకుంటే దేశవ్యాప్త ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు,ఈ విలేకరుల సమావేశంలో ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య మాదం తిరుపతి గుగులోతు రాజేష్ నాయక్ బల్చుకూరి నరసయ్య భాషిపాక రమేష్ బిట్ల సమ్మయ్య జన్ను ప్రభాకర్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 24, (మనసాక్షి గొంతుక) : నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారంస్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ జంట పట్టణం శివునిపల్లికి చెందిన అయిత లింగయ్యకు ఒక లక్ష 50వేల రూపాయల ఎల్ఓసీని వారి కుమారుడు సంతోష్ కు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసాగా సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు భూర్ల శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు నీల రాములు, కాంగ్రెస్ నేతలు బూర్ల శంకర్, అరేల్లి అశోక్ గౌడ్, వాంకుడోతు దశరథం తదితరులు పాల్గొన్నారు.




## ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 24 హైదరాబాద్ నగరవ్యాప్తంగా గణేష్ చతుర్థిని పురస్కరించుకుని మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ యే లక్ష్యంగా ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మేయర్ విజయలక్ష్మి తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఎడారి 2 లక్షల మట్టి విగ్రహాలు పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ విగ్రహాలు ఆగస్టు 25 26 తేదీలలో జిహెచ్ఎంసి వార్డు కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని ఆమె అన్నారు. పర్యావరణ హితమైన గణేశు ఉత్సవాలను ప్రజలంతా జరుపుకోవాలని ఆమె నగర ప్రజలకు సూచించారు. అలాగే విగ్రహాల నిమజ్జనాలకు జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. చిన్న విగ్రహాలను నిమజ్జనాలు చేసేందుకు ప్రత్యేక కొలనులతో పాటు ఫ్రీ ఫ్యాబ్రిక్ ట్రేడ్ కొలనులు తాత్కాలికంగా నిర్మించే కోలను దినికి వినియోగించనున్నారని వారు తెలిపారు. ఇందులో భాగంగా ఎల్బీనగర్ లో 13 చార్మినార్ లో 9 ఖైరతాబాద్ లో 13 షేర్ లింగంపల్లిలో 15 కూకట్ పల్లి లో 12 సికింద్రాబాద్ లో 12 ఏర్పాటు చేయునట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి తో పాటు ఆర్ వి కర్ణన్ జిహెచ్ఎంసి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## (వివాదాస్పద).(. (పోచమ్మ మైదాన ) గోదావరిఖని

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ప్రాంతం.. ఒకవైపు పోలీసులు.. మరోవైపు సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది.. ఆ వెంటే జేసీ బీల రాక ఏమైందోనని



స్థానికులు తెలుసుకుని తేరుకునేలోపే కట్టడాల కూల్చివే ప్రారంభమైం ది. షాపుల్లో అద్దెకు ఉంటున్న వారు, యాజమా నులు అడ్డుకున్నా.. పోలీసుల బందోబస్తు మధ్య తొలగింపుల ప్రక్రియ కొనసాగింది. సాయంత్రం ప్రారంభమైన కూల్చివేతలు తెల్లవారుజాము వరకూ సుమారు 12 గంటల పాటు కొనసాగాయి.రాత్రి పది గంటల తర్వాత..వివాదాస్పద స్థలంలోని కట్టడాల కూల్చివేత తొలుత అరు జేసీబీలతో ప్రారంభం కాగా.. రాత్రి 10 గంటల వరకు పొక్లెయిలు, ప్రత్యేక యంత్రాలు రంగప్రవేశం చేశాయి. జనగామ శివారులోని పోచమ్మ మైదానం భూహద్దుల విషయంలో ఈనెల 18న జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) సర్వే చేశారు. మరు సటి రోజే కట్టడాల కూల్చివేత ప్రారంభమైంది. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదుటి భవనాన్ని ఇప్పటికే కూల్చివే యగా, ఇదేప్రాంతంలోని షాపులను తాజాగా తొల గించారు. వ్యాపారులు దుకాణాలను ఖాళీచేసి వెళ్లిపోయారు. ఇదే ప్రాం తంలోని ఓషాప్లో అద్దె ప్రాతిపదికన కొనసాగు తున్న మణప్పురం బ్యాంకును ఖాళీచేసేందుకు కొంత గడువు ఇచ్చారు. ఇందులో లాకర్లు. విలు వైన సామగ్రి ఉండటంతో బుధవారం మధ్యాహ్నం వరకూ నిర్వాహకులు గడువు కోరారు. దీంతో ఈ ఒక్క భవనం కూల్చివేతతాత్కాలికంగా నిలిపివేశారు. గతంలో కూరగాయల మార్కెట్..సింగరేణి కార్మిక కుటుంబాల కోసం గతంలో పోచమ్మ గుడిని ఆనుకుని కూరగాయాల మార్కెట్, మాంసం దుకాణాలు, చిరువ్యాపా రాలు, సింగరేణి బ్యారెక్స్ ఉండేవి. వాటినుంచి సింగరేణి అద్దెవసూలు చేసేది. క్రమంగా సిం గరేణి స్థలం కనుమరుగై ఇతరుల చేతుల్లోకి వెళ్లి దుకాణాలు వెలిశాయి. తమదే ఈ స్థలమంటూ కొందరు కోర్టుమెట్లు ఎక్కారు. చాలాఏళ్లుగా ఈ అంశంలో పెండింగ్ ఉంటూ వస్తోంది. చివరకు ఆ స్థలం తమదేనంటూ సింగరేణి కట్టడాలునేలమట్టమైన కట్టడాలుకూల్చివేసి స్వాధీనం చేసుకుంటోంది.అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి.. రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ కూర్ నియోజవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించా రు. ఇందుకోసం నగరంలో రంలో రోడ్ల విస్తరణ, పాత దుకాణాల స్థానంలో ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్. కార్పొరేట్ స్థాయి భవన నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించా రు. ఇందులో ఎన్ టి పి సి చిరు వ్యాపారాలు.మేడిపల్లి సెంటర్ . సైట్రోలో పోయాయి.భాగంగానే తొలుత ఓల్డ్ అశోక టాకీసు తొలగించి అభివృద్ధి పను లకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత సింగరేణి క్వార్టర్ల కూల్చివేత ప్రారంభించారు. రాజేశ్ థియే టర్, బస్టాండ్ సమీపంలోని భవనాలు కూడా కూల్చివేశారు. దీంతో బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు నియంత్రణలోకి వచ్చాయి.



## కార్యకర్తలకు అండగా ఉంటా..చల్లా ధర్మారెడ్డి.....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 24 హైదరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ బిఆర్ఎస్ నాయకులు కాకాని శ్రీధర్ ని వారు పరామర్శించారు.తన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వెలగపూడి శివరాం ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం సిరిపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన తుమ్మల ప్రధాన అను చరుడు వెలగపూడి శివరాం ప్రసాద్ కుటుంబాన్ని సిరిపురంలో ఆయన స్వగృహంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు.మంత్రి తుమ్మల నాగేశ్వర ముందుగా వెలగపూడి శివరాం ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో తన వెంట ప్రధానంగా నడిచిన వ్యక్తిగా వెలగపూడి శివరాం ప్రసాద్ ను కొనియాడారు.వెలగపూడి శివరాం ప్రసాద్ మరణం వారి కుటుంబానికి వారి అనుచరులకు పెద్ద లోటని మంత్రి తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంట డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ నాయకుడు మొండితోక సుధాకర్ మరియు చెరుకూరి నాగార్జున లు ఉన్నారు.

## జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక...



చేగుంట : మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 24మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం చేగుంట శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పర్యవేక్షకులు బి మల్లేష్ గౌడ్, జిల్లా యువజన క్రీడల శాఖ బాధ్యులు జి రాజు, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ కృష్ణ ల పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గత 8 సంవత్సరాల నుండి జిల్లా వాలీబాల్ క్రీడాకారులకు సేవలందించిన సౌమ్యుడు సంఘ సేవకర్త మూడవసారి అధ్యక్షునిగా అయిత పరంజ్యోతి, ఉపాధ్యక్షులు శృతి గీత, జనరల్ సెక్రెటరీ కమ్మరి రవీందర్, కోశాధికారి జిన్నారం మైపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శులు ఏ మహేందర్ గౌడ్, అల్లి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జి రాజేందర్, ఏ ప్రవీణ్ యాదవ్, ఎండి ఇర్ఫాన్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పెంటా గౌడ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఎవరి కోసం"నటన"రాజన్ యాత్ర..



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల:చొప్పదండి నియోజకవర్గంలో ప్రజాహిత యాత్ర పేరిట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చేస్తున్న యాత్ర కేవలం నటన కోసం మాత్రమే అన్నట్లుగా ఉందని  తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదా లేదా ప్రతిపక్షంలో ఉన్నదా అని తెలంగాణ ప్రజలు అయోమయంలో ఉన్నారని బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం విమర్శించారు.మల్యాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో మరియు దేశంలోని ఇరవై రాష్ట్రాల  పైచిలుకు బీజేపీ  అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలో ఉందనుకొని ఊహించి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నట రాజన్ పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవాచేశారు.ప్రజాహిత యాత్ర అని కాకుండా ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలో వచ్చి అమలు చేయనందుకు ప్రజలు క్షమించాలి అనే పేరుతో యాత్ర చేపడితే బాగుండేదని అన్నారు. మహిళకు తులం బంగారం నెల నెల 2500 వందలు అయిదు వందలకే సిలిండర్ అని మహిళలను మోసం చేసినందుకు మహిళల పక్షాన మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు యూరియాను నల్ల బజార్ కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తూ కేంద్రాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని రైతులు ప్రజాహిత యాత్రలో మండి పడుతున్నారని పేర్కొన్నారు. యూరియా కోసం,రెండు లక్షల రుణమాఫీ కోసం రైతులు కాంగ్రెస్ నాయకులను ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారని అన్నారు.

# పది సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాని ఇండ్ల నిర్మాణం

## న్యాయం చేయండి అంటూ మీడియా ముందు బాధితుల వేడుకోలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డు సంగారెడ్డి రోడ్డు లో
అనంతరం వారిపై వారే ఆరోపనలను చేసుకొని ఒకరిపై ఒకరు కేసు పెట్టుకుని నమ్ముకున్న కొనుగోలు దారులను గందరగోళానికి గురి చేశారు. ఇచ్చిన గడువు లోపల విల్లాలు నిర్మించలేక పోతున్నామని కంపెనీతో 50% భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందానికి అడ్వాన్స్ గా 5 కోట్ల రూపాయలు  హౌసింగ్ ప్రాజెక్టు యాజమాన్యానికి ఇచ్చింది. పనులు ప్రారంభించిన కంపెనీ దాదాపు 5 కోట్ల రూపాయలు వెచ్చించి కొంతవరకు భవన నిర్మాణాన్ని కొనసాగించింది. వారితో తగాదా చేసుకుని వారిని భాగస్వామ్యం నుండి తప్పించింది. అనంతరం తర్వాత కొన్ని సంవత్సరాలకు రాధా టిఎంటి వారి దగ్గర కూడా వెంచర్ యాజమాన్యం 6 కోట్ల వరకు డబ్బు తీసుకుని ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. భూ యాజమాన్యానికి అగ్రిమెంట్ డబ్బులు ఇవ్వనందునా వారికి భూమి రిజిస్ట్రేషన్ చేయలేక ఒప్పంద రద్దుకై 6 కోట్లకు బదులుగా 9 విల్లాలు, 31 గుంటల భూమిని అగ్రిమెంట్ చేసి ఇచ్చింది. ఈ విధంగా వెంచర్ యజమాన్యం 2 కంపెనీల వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకుని ఇద్దరిని  మోసం చేసింది.  123 విల్లాలను కడతామని చెప్పి, మార్కెట్లో



బ్రోచర్లను విడుదల చేసి మార్కెటింగ్ చేయించారు. 106 ఇండ్లు ఇప్పటికీ కూడా అసంపూర్తిగా ఉన్నాయి.ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు, చిరు వ్యాపారులు 2018లో వెంచర్ లో విల్లాలను తీసుకుందామని అప్పులు చేసి మరి కొనుగోలు చేశారు. వెంచర్ యాజమాన్యం ఇండ్లను అసంపూర్తిగా వదిలి వేయడం వల్ల కొనుగోలు చేసిన యజమానులు 5 గురు వారే సొంత డబ్బులతో పనులు పూర్తి చేసుకొని, బయట కిరాయి ఇళ్లల్లో కిరాయి కట్టలేక, వసతులు, అండర్ డ్రైనేజీ సరిగ్గా లేకుండా అందులో నివాసం ఉంటున్నారు. వెంచర్ యాజమాన్యం బ్యాంక్ ద్వారా లోన్లు ఇప్పిస్తానని చెప్పి, లక్షల్లో నగదును తీసుకొని మోసం చేసిందని బాధితులు ఆరోపించారు. మూడు దఫాలుగా నగదును కట్టామని తెలిపారు. ఇండ్లు పూర్తికాక ఇప్పటివరకు నలుగురు బలైపోయారు. ఇప్పటికైనా  వెంచర్ యాజమాన్యం స్పందించాలని, బాధితులకు న్యాయం చేయాలని మీడియా ముందు మొరపెట్టుకున్నారు.


# భార్యపై  కత్తితో దాడి చేసిన భర్త..

## తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన జరిగింది.శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్ల సూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనారాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు.ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుదంగా ఉన్నట్లుగా గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు,ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి మెడపై బలమైన గాయంతో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు.స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించిన ఆమె నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి గర్భవతిగా ఉన్నట్లు సమాచారం.బాధితురాలు అమాయకురాలుగా అణుకువగా ఉంటుందని,సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు నమోదైన కేసు పోలీస్ రికార్డుల్లో ఉన్నట్లు ఈ సంఘటన అనంతరం గ్రామంలో పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం.



# రవి శాస్త్రికి నివాళులర్పించిన జవ్వాజి ఆనందరావు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర ఎస్సీ కాలనీకి చెందిన మాజీ శివాలయం మెంబర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కటుకూరి రవి శాస్త్రి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రవి శాస్త్రి యూత్ కాంగ్రెస్ నాయకుడుగా ఎస్సీ కాలనీలో ఎనలేని సేవలు చేశాడని, అతని మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,చిన్న వయసులో రవి శాస్త్రి మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని జవ్వాజి ఆనందరావు మరియు మిత్ర బృందం తెలిపినారు.



# దేవాదాయ కమిటీ అధ్యక్షునిగా కరన్ కోట్. మల్లికార్జున్ ఏకగ్రీవం

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షునిగా.. కరన్ కోట్ మల్లికార్జున్

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో... శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన అధ్యక్షునిగా కరన్ కోట్ మల్లికార్జున్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో పెద్దల సమక్షంలో... ప్రధాన కార్యదర్శిగా ఆవుల అశోక్, కోశాధికారిగా బస్వ యాదయ్య గౌడ్ ని నియమించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాజీ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు యువకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. కరన్ కోట్ మల్లికార్జున్,.... మాట్లాడుతూ... దేవాలయానికి సేవ చేసే అదృష్టాన్ని కలిగించినందుకు గ్రామ పెద్దలకు యువకులకు మాజీ సర్పంచులకు మాజీ ఎంపిటిసి లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు



# కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి.

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని గట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ కీర్తిశేషులు బొల్లె పాక రవీందర్ మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన గట్టుపల్లి గ్రామం చేరుకొని రవీందర్ పార్థీవదేహానికి పూలమాలవేసి రవీందర్ లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు... బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...



# రైతులకు యూరియా అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలం




మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పోరాటాలతోని ప్రజా సమస్యలు పరిష్కారం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ విమర్శించారు.హాలియా లో స్థానిక సుందరయ్య భవన్ లో సిపిఎం నాగర్జునసాగర్ నియోజకవర్గస్థాయి స్టడీ సర్కిల్ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను సమన్వయకర్తగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదని ఎద్దేవ చేశారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్రం ఇచ్చిందని దీనితో రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా ఇవ్వాల్సిన పార్టీ రాష్ట్రంలో రైతుల తరపున పోరాడుతున్నట్టు పోజు పెట్టడం రైతాంగాన్ని మోసం చేయడమే అని అన్నారు. ఇప్పటికైనా రాజకీయాలు చేయకుండా యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా పైన పోరాడకుండా కల్లప్పగించి చూస్తూ రైతులను ఇబ్బందులకు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయని వాటి పరిష్కారానికి సమరశీల పోరాటాలే మార్గమని అన్నారు.అనేక గ్రామాల్లో మంచినీళ్లు, రోడ్లు, వీధిలైట్లు, మురికి కాలువలు సరిగా లేవని అన్నారు. రైతాంగానికి సరిపడ యూరియా సరఫరా చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 25న అగ్రికల్చర్ ఏవో ఆఫీసుల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం త్రిపురారం, నిడ్మనూర్, తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శి లు దైదశ్రీను, కందుకూరి కోటేష్, జటావత్ రవి నాయక్, ఆయా మండలాల నాయకులు అకారపు నరేష్, కొప్పు వెంకన్న,కోరే రమేష్, కారంపూడి ధనమ్మ, దొంతల నాగార్జున,ల ఇద్దయ్య,మల్లికంటి చంద్రశేఖర్, వేంపటి మహేష్, నల్లబెల్లి జగదీశ్,పోదిల వెంకన్న, వల్లపు వెంకన్న, దొరెపల్లి మల్లయ్య,జానీ తదితరులు పాల్గొన్నారు.



# నూతన గీత కార్మిక సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు కొమ్మనబోయిన రఘు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మాట్లాడిన అనంతరం అధ్యక్షులు కులవృత్తిలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని నూతన గీత కార్మిక సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు, అదేవిధంగా వచ్చే సంవత్సరం హాలియా మున్సిపాలిటీ ప్రజలకు అనుముల గ్రామంలో ఉన్న మా గీత కార్మిక సొసైటీ భూమిలో ఖర్జూర చెట్ల ద్వారా వచ్చే ఖర్జూర కల్లును విక్రయిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పానుగుండ్ల సైదులు గౌడ్, కార్యదర్శి బల్మూరు శ్రీశైలం గౌడ్, డైరెక్టర్ పానుగుండ్ల వెంకన్న గౌడ్, డైరెక్టర్ చింతపల్లి వెంకటయ్య గౌడ్, డైరెక్టర్ లింగాల రాంబాబు గౌడ్, మరియు గీత కార్మిక సొసైటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి.

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో బజాజ్ షోరూం దగ్గర రైస్ డయాగ్నొస్టిక్ కార్డియాక్ %ఽ% ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు.సబితా ఇంద్రారెడ్డి. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# సురవరం సుధాకర్ రెడ్డికి బీసీ హక్కుల సాధన సమితి ఘన నివాళి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 24 హైదరాబాద్ సిపిఐ అగ్ర నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ జాతీయ సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో నివాళులర్పించిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ..... పీడిత,తాడిత,జన హృదయ నేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని విద్యార్థి నాయకుడిగా జర్నలిస్టుగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా సమాజానికి విశేషమైన సేవలను అందించారని రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జాతీయ ఉపప్రధాన కార్యదర్శిగా జాతీయ సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ మహోన్నతమైన ఉద్యమాలు నిర్మించిన ఘన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డి ది ఆయన కొనియాడారు. అనేకమైన ఉన్నతమైన పదవులు అధిరోహించినప్పటికీ ఎలాంటి ఆస్తులు సంపాదించుకోకుండా అత్యంత నిరాడంబరంగా జీవించారని, అవినీతికి తావు లేకుండా బంధుప్రీతికి తావు లేకుండా ఎర్రజెండా లక్ష్యాలను దశదిశ లా వ్యాపింపజేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అన్నారు యూపీఏ 1 ప్రభుత్వం హయాంలో భారతదేశం తరపున ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించిన గొప్ప మేధావి అని ఆయన గుర్తు చేశారు నివాళులర్పించిన వారిలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యుడు పరికె భారత్ ఉన్నారు.



# బహుజన సమాజ్ పార్టీలో చేరిన యువకులు

మన మన గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రంలో వివిధ మండలాల నుండి ఇతర పార్టీ నాయకులు బి ఎస్ పి బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో జాయిన్ కావడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు రావులపాటి రవిశంకర్ హాజరై వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ బిన్ సోయల్ పాషా, షేక్ ఇబ్రాహీం (బాబుల్), షేక్ ఖాలాం, రామావత్ కిరణ్ నాయక్,ఎడవెల్లి అనిల్ కుమార్, అంజన్, వినోద్, విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ సురవరానికి ఘన నివాళులు

ఆగస్టు 24 మన సాక్షి గొంతుకఆత్మకూరు (ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ,జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు హిమాయత్ నగర్ సీపీఐ రాష్ట్ర కార్యాలయం లో సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ వామపక్ష మేధావి ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు, సురవరం సుధాకర్ రెడ్డి అని గుర్తు చేశారు,మా ఆలేరు నియోజకవర్గంలో కూడా ఆయన చేసిన పోరాటాలు మాకు ఇప్పటికి కండ్ల ముందే కనిపిస్తున్నాయని అన్నారు,




# మృతుడి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఆర్థిక సహాయం

ఆగస్టు 24 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఎనుతుల నరసయ్య మృతి చెందారు, వారి కుటుంబాన్ని తాజా మాజీ సర్పంచ్ ఘనగాని మాధవి మల్లేశం గౌడ్ పరామర్శించి,వారి కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల హేయతి రాజు,ఆత్మకూరు మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శాంతన్ రాజు,పోతిరెడ్డిపల్లి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఇంద్రాలసాయికుమార్,కన్నబోయిన సత్యనారాయణ,మక్తాల స్వామి,కన్నబోయిన ఐలయ్య, ఇంద్రాల జాంగిర్ తదితరులు పాల్గొన్నారు,

# ఆర్చి ముక్క ద్వారమును ప్రారంభించిన.. మాజీ మంత్రి



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కే పురం డివిజన్ లో అల్మాపురి ఎక్స్ రోడ్, శ్రీకృష్ణ ఆలయం ప్రక్కన యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారం ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# ఎంపి చామలను- బీర్ల ఐలయ్యను
# సన్మానించిన కాంగ్రెస్ మండల నాయకులు



ఆగస్టు 24 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోగుండాల మండల పర్యటన సందర్భంగా వెళ్తున్న ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆగి స్థానిక కాంగ్రెస్ నాయకులతో పలు అభివృద్ధి పనులపై ముచ్చటించారు,ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి,జిల్లాల శేఖర్ రెడ్డి,నోముల వెంకట్ రెడ్డి,తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,నాయకులు తండ శ్రీశైలం,బత్తిని ఉప్పలయ్య, జెట్ట ధనంజయ్య,పరకాల అంజయ్య,మామిడి మోహన్ రెడ్డి,రంగ స్వామి,కొండపల్లి ముత్యాలు,నోముల యాదగిరి,పాశం అనంత రెడ్డి ,ఉగ్గె నరేష్,ఎలగందుల శ్రీనివాస్ ,కానుకుంట్ల యాదగిరి,ముద్దసాని మల్లయ్య,కానుగంటి శ్రీశైలం, వస్తుపుల ఎల్లయ్య,డబ్బేటి రాములు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,ఎన్ఎస్ యుఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్,యూత్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి యాస మురళి,తవిటి రాజు, కొంగరి విద్యాసాగర్,గడ్డం హరీష్,దిగోజు సురేంద్ర చారి,పోలేపాక గణేష్,రాచమల్ల ప్రసాద్,లోడి వినోద్,వేముల నవీన్,పైల్ల మహేష్,దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు,



## పండుగ సాయన్న
## ఆశయ సాధనకు కృషి చేద్దాం

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్ ప్రతినిధి: పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయ సాధనకు అందరం కలసికట్టుగా కృషి చేద్దామని అలివేలి శ్రీహరి ముదిరాజ్ అన్నారు. ఆదివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని మత్స్య సహకార సంఘం భవనంలో ముదిరాజ్ ఆశయ సాధన కమిటీ సమావేశం నిర్వహించారు .అధ్యక్షులుగా అలివేలు శ్రీహరి ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా నీరటి యాదయ్య, బెస్త వెంకటయ్య, దస్తయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నైలి కేశవులు, కోశాధికారిగా కొత్త నరసింహులు, గౌరవ అధ్యక్షులుగా గూళ్ల చెన్నయ్య, దిడ్డికాడి గోపాల్, జెట్టి నర్సింలు ఎన్నుకోబడ్డారు. మండల కేంద్రంలో పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బచ్చయ్య, పెంటయ్య, రాములు, గోపాల్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్టీఫెన్ దైవ సేవకుడు మృతి

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి 24 విజయ భాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రానికి చెందిన స్టీఫెన్ దైవ సేవకుడు నేడు మృతి ఈ విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన వారు, ఎంపీపీ గోవిందు, సవరమ్మ, అమృత్ కుమార్,ఎంపిటిసి రాముడు, కొండపాక ఏసేపు, ఎంపిటిసి తిమ్మప్ప వార్డు నెంబర్, ఉన్నారు



## సెప్టెంబరు 1 న రాయికల్ కు
## మంద కృష్ణ మాదిగ రాక

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 24 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దమాల గంగారాం మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న రాయికల్ మండల కేంద్రంలో వికలాంగుల మహా గర్జన సన్నాహ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం తెలిపారు. పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, జిల్లా కార్యదర్శి మీసాల సాయిలు. సీనియర్ నాయకులు పాలెపు బాలరాజు, రాయికల్ మండల్ దివ్యంగుల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు పసుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి చెంగలి మహేష్ సభ్యులు పల్లికొండ సుధాకర్, లొకిని గంగారాం,తిరుపతి,రాజేందర్, రాజు, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అస్తమించిన కమ్యూనిస్ట్ అగ్ర నేత సురవరం
## సుధాకర్ రెడ్డి కి నివాళులు



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్సిపిఐ అగ్రనేత సుధాకర్ రెడ్డి మృతి ప్రజా వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు. సిపిఐ అగ్ర నాయకులు సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రముఖ పార్లమెంటేరియన్ నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రధానికానికి భారత కమ్యూనిస్టు పార్టీకి వామపక్ష ఉద్యమాలకు తీరంలోటని కోక్కుల శాంత బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆదివారం మల్యాల మండల కేంద్రం బ్లాక్ వద్ద సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో విలువలతో కూడిన రాజకీయాలు చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి ఎన్నో విద్యార్థి యువజన మిల్టెంట్ పోరాటాలు నిర్వహించిన మార్గదర్శకులు సుధాకర్ రెడ్డి అని భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ఎండీ. ముక్రమ్, ఎండీ. రజాక్, సిపిఐ మల్యాల కార్యదర్శి రామ, మరియు బీడీ కార్మికులు,కన్నం లలిత, బల జయశ్రీ, వడ్లకొండ భూలక్ష్మి, రాధా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల
## ఆత్మీయ సమ్మేళనం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్ట్ 24,
పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మెదక్ పట్టణ లోని టీఎన్జీవో భవన్ లో ఆదివారం నాడు 1975, 76 సంవత్సరానికి చెందిన ఎస్ ఎస్ సి,1978- 90 ఇంటర్మీడియట్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఓకే పాఠశాలలో చదివిన వారు ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన ప్రతి ఒక్కరికి కండువా కప్పి మెమెంటో తో సత్కరించారు. పిటి ప్రభాకర్ , డి ప్రభాకర్ , ఎస్ రమేష్ కుమార్ , మంగ రమేష్ గౌడ్ , పి పార్ధ గుప్తా , సి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వివిధ హోదాలో పని చేసి రిటర్మెంట్ అయిన తోటి మిత్రులు కలయికతో ప్రాంగణం కారచాలా ధ్వనులతో దద్దరిల్లిపోయింది కొందరు మిత్రులు చనిపోవడంతో కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి మెదక్ లో చదువుకొని 60 సంవత్సరాలు గడిచినా మన జీవితంలో చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకుంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారు.

# ప్రమాదకరపు మూలమలుపు పట్టించుకోని అధికారులు.
## రోజుకో రోడ్డు ప్రమాదం రోడ్డున పడుతున్న కుటుంబాలు.



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 24 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)
జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ ఎక్స్ రోడ్ (చిన్నగట్టు) మూలమలుపు నిత్యం రోడ్డు ప్రమాదాలకు అడ్డగా మారింది..రోడ్లపై చెట్లు పిచ్చి మొక్కలు జగిత్యాల జిల్లా కేంద్రానికి గొల్లపెల్లి వెళ్ళు రోడ్డు వివిధ మండలాల గ్రామాల నుండి వాహనదారులు పాయనించే ప్రధాన రహదారి ప్రమాదంగా మారింది. ఇటు దేవాలయ ఘాటు రోడ్డు, అటు లక్ష్మీపూర్ వెళ్లే ఎక్స్ రోడ్డు కావడంతో అటుగా వెళ్లే వాహనాలు కనబడకుండా చెట్ల కొమ్మలు అడ్డుగా ఉన్నాయి. జగిత్యాల ప్రధాన రహదారికి కావడంతో నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు ద్విచక్ర వాహనదారులు రాకపోకలు జరుగుతుంటాయి.గొల్లపెల్లి మండలం వరకు రోడ్డు ఇరువైపులా ఇలాగే ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే వున్నా విషయం తెలిసిందేరోడ్డు పై దాకా చెట్లు కొమ్మలు రావడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డు కిందికి దిగుదామన్న స్థలం లేకపోవడంతోచిన్న ఏ క్షణం ఏం జరుగుతుందోనని ద్విచక్ర వాహనదారులు జనకుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో రోడ్డుకు కిందకు దిగుదాం అన్న ఎక్కడ గొయ్యి ఉందో రాయి ఉందో తెలియని పరిస్థితి వాహనదారులు వాపోతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు ఇరువైపులా మరమ్మతులు చేయించాలని పిచ్చి మొక్కలు తీయించాలని వాహనదారులు కోరారు.



### ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. బుర్ర శ్రావణ్.జాబితాపూర్ గ్రామస్తుడు.

జగిత్యాల జిల్లా కేంద్రం ఏర్పడ్డ నుండి నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు తిరుగుతూ ఉంటారు. కొత్తవారికి పాతవారికి ప్రమాద సూచిక బోర్డులు రెండు వైపులా లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని శ్రవణ్ కోరారు.

# యువత వ్యాపార రంగాలలో రాణించాలి

## మెడ్ ప్లస్ షాపు ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



మనసాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వ్యాపార రంగాలలో రాణించాలని, ఉపాధితో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కందాడ గ్రామ యువకుడు గుర్రాల శశివర్ధన్ రెడ్డి చేవెళ్ల పట్టణంలో ఏర్పాటుచేసిన మెడ్ ప్లస్ మెడికల్ షాపు ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వైద్య సదుపాయాలు చేరువ కావడం ఆనందకరమని అన్నారు. ప్రజలకు అనుకూలమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందించాలనే ఉద్దేశంతో మెడ్ ప్లస్ వంటి సంస్థలు ముందుకు రావడం ఆరోగ్య భద్రతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. గుర్రాల శశివర్ధన్ రెడ్డి ప్రారంభించిన ఈ మెడ్ ప్లస్ షాపు స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందనన్నారు. ప్రజలకు అనుకూలంగా మెడ్ ప్లస్ ఏర్పాటుచేసిన గుర్రాల శశివర్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే కాలే యాదయ్య అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, నాయకులు బందారి శైలజఆగిరెడ్డి, దేవర సమతారెడ్డి, పెంటయ్య గౌడ్, గోనే ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, బలవంత్ రెడ్డి, డాక్టర్ మల్లారి వైభవరెడ్డి, అత్తెల్లి అనంత్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, అత్తెల్లి శ్రీనాథ్ రెడ్డి, మల్లేష్, రవీందర్ యాదవ్, కుమార్, రాఘవేందర్ రెడ్డి, బలవంత్ రెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్ , పెంటారెడ్డి పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్లో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్లపై గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి అడిషనల్ డిసిపి సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిసిపి సునీత రెడ్డి, అడిషనల్ డిసిపి సత్యనారాయణ మాట్లాడుతూ... ఈ నెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయనున్న, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిమర్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డిజె సౌండ్లను పెట్టుకోవద్దని ఎలాంటి గొడవలకు తావు లేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. సూచించిన ప్రదేశాల్లో నిమర్జనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, మంచాల సీఐ మధు, ఆదిభట్ల సీఐ రవికుమార్, ఫార్మసిటీ సిఐ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, యాచారం ఎమ్మార్వో అయ్యప్ప, పోలీస్ సిబ్బంది, నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బుల్కాపురం గ్రామంలో 73,74,75, బూత్ అధ్యక్షులతో సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు చెందిప్ప దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్స్ దృష్టిలో పెట్టుకొని మాట్లాడారు. ఈసారి బిజెపి అధికారలోకి వస్తుందని ప్రతి గెలుపుకు బూత్ అధ్యక్షుల పాత్ర కీలకం అని చెప్పారు సమావేశంలో కార్యదర్శి రాంమోహన్ రెడ్డి, పండిత్ రావ్, ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ దేవా, ప్రధాన కార్యదర్శి బీసోళ్ళ వెంకటేష్, బూత్ అధ్యక్షులు కంకంటి సంతోష్, తలారి వినోద్, మాల మాణిక్యం, గ్రామ సెక్రటరీ బోరంపేట రఘుపతి రెడ్డి కార్యకర్తలు తలారి ప్రభాకర్, గుంతల సుధాకర్ రెడ్డి, మన్నే శివకుమార్, మన్నే మహేష్ కుమార్, నాంచారి దయాకర్, ముత్తంగి భానుప్రసాద్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిన్నయ్య దేవుని పున ప్రతిష్ట..

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 24 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం దమ్మన్నపేట గుట్టపై కొలువున్న చిన్నయ్య దేవుని ప్రతిమల పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో చిన్నయ్య దేవుని నూతన ప్రతిమలను గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి చిన్నయ్య గుట్ట వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనం, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో మామిడిపల్లి రమేష్. రాజు మల్లేష్. బద్రి శ్రీనివాస్. బంగడపు సత్తన్న. రాజు రాజేందర్. బంగూడపు తిరుపతి. తుమ్ చంద్రయ్య. లచ్చయ్య.రాగల్లా శెంకర్. శ్యామ్. జానీ. భూమన్న. తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదపటంచు ఫైబర్ కేబుల్ గుంటలు..




తిరుమలాయపాలెం ఆగస్టు 24 (మన సాక్షి గొంతుక)మండల కేంద్రంలో నిర్లక్ష్యంగా ఫైబర్ కేబుల్ నెట్వర్క్ యాజమాన్యం ఎయిర్టెల్ కంపెనీ యాజమాన్యం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఫైబర్ కేబుల్ నెట్వర్క్ కోసం తవ్విన గుంటలను పూడ్చివేయకుండా నిర్లక్ష్యంగా వదిలి వెళ్ళినారు. ఈ నిర్లక్ష్యపు గుంతల కారణంగా ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు బస్సులు ఆగే ప్లేస్ అక్కడే గుంటలు వదిలేసి వెళ్లిన ప్లేసు అక్కడే ఉండటం వలన రవాణా సౌకర్యానికి ఇబ్బందికరంగాను వాహనదారులకు ఇబ్బందికరంగాను ప్రయాణికులకు ఇబ్బందికరంగాను నిర్లక్ష్యంగా వదిలేసి వెళ్ళినారు ఇట్టి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తిరుమలాయపాలెం గ్రామస్తులు కోరుచున్నారు ఇప్పటికే రోడ్డు వ్యవస్థ సరిగా లేక బస్టాండ్ సెంటర్ లేక తిరుమల పాలెం ప్రజానీకం నానా ఇబ్బందులు పడుతూ ఉంటే అందులోనే రోడ్డుకి ఇబ్బందికరంగా ఉండే విధంగా ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉండే విధంగా ఇలా గుంటలు తవ్వి వదిలిపోవడం మూలంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వాటిని గుంతలను పూడిపించాలని అధికారులు స్పందించి గుంటలు పోల్చకుండా వదిలి వెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు .



# 30న బోనకల్ లో జరగబోయే చేయూత పింఛన్ మహా గర్జన

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌బోనకల్ మండల పరిధిలోనిగోవిందపురం(ఎల్),తూటికుంట్ల,గార్లపాడు,లక్ష్మీపురం గ్రామాల్లో ప్రచారంలో భాగంగా మండల ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్ పి నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున మండల కేంద్రంలోని స్థానిక ఎస్సార్ ఫంక్షన్ హాల్లో నిర్వహించి తలపెట్టిన మహా గర్జన సన్నాక సదస్సుకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారు.కావున ఈ సదస్సుకు చేయూత పింఛన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా మండల ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి పిలుపునిచ్చారు.



# మానవత దృక్పత్వాన్ని చాటుకున్న కోడూరు బ్రదర్స్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మానవతా దృక్పధం చాటుకున్న కోడూరి బ్రదర్స్ ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలన్(పేత్తుల్ల)గ్రామానికి చెందిన కోడూరి బాషా గ అకాల మరణం తో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడంతో కుటుంబానికి కోడూరి బ్రదర్స్ 93వేల రూపాయలు రూపాయలు హార్థిక సహాయం అందజేసి, ఆ కుటుంబాన్ని ఆదుకొని మానవత్వాన్ని చాటుకున్నారు



# బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా ఊరేగింపు రథం పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో పోచారం,శేరిగుడా,ఇబ్రహీంపట్నం ,దండుమైలారం గ్రామాలలోని ఆదివారం ప్రధాన ఆలయాలకు ఊరేగింపు రథాలను ఉప్పరిగుడా మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి. బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి ,భగీరథ సాగర్, సామల శ్రీనివాస రెడ్డి,గోరిగే రమేష్,మంగ ఐలేష్ ,శేఖర్,దండే నరసింహ, బోసుపల్లి చంద్రశేఖర్ ,మడుపు గోపాల్, గారిగే రమేష్,పోరెడ్డి సురేందర్ రెడ్డి, ఆర్మీ మోహన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ ఉపాధ్యక్షులు నరాల వెంకటేష్, అజయ్ ,వెంకటేష్ ఓరుగంటి నరసింహ గౌడ్ , వట్టిపల్లి రాంరెడ్డి ,బత్తుల వెంకటేష్ ,ఎల్లాపల్లి రాములు నల్లోళ్ల వినయ్ కుమార్, మడుపు శ్రీశైలం ,పోరెడ్డి దేవేందర్ రెడ్డి ,భీమ అర్జున్ రెడ్డి ,జన్మన్ రెడ్డి ,ఓరుగంటి నగేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.